ఇంటర్‌లో విద్యార్థుల సత్తా

ఫలితాల్లో హవా


మౌనిక


సుష్మిత


అంజలి

నేరడిగొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఎంపీసీలో పేల్యాడ్ హారతి 858, బైపీసీలో సముద్రాల అభినయశ్రీ 900, సీఈసీలో జాదవ్ పృథ్వీరాజ్ 727 మార్కులు సాధించారు. అలా గే ప్రథమ సంవత్సరం ఎంపీసీలో మౌనిక 368, బైపీసీలో అశ్విని 357, సీఈసీలో లింగు 359 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 130 మంది విద్యార్థులకు గాను 117 మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కేజీబీవీలో..

నేరడిగొండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో వంతశాతం, బైపీసీలో వందశాతం, ప్రథమ సంవత్సరం బైపీసీలో 84 శాతం, ఎంపీసీలో 61 శాతం ఉత్తీర్ణులయ్యారు. అంజలి బైపీసీలో 1000 మార్కులకు 906, సుస్మిత ఎంపీసీలో 1000 మార్కులకు 925 మార్కులు సాధించారు.

గురుకుల కళాశాలలో..


సీహెచ్ ప్రీతి


వెన్నెల


స్వప్న

ఇంద్రవెల్లి: మండలంలోని గురుకులం కళాశాలలో మొదటి సంవత్సరంలో 75 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా.. 74 మంది విద్యార్థులు పాసయ్యా రు. రెండో సంవత్సరంలో 71 మంది విద్యార్థినులకు 71 మంది పాసయ్యారు. సీహెచ్ ప్రీతి రెండో సంవత్సరం బైపీసీలో 946, వెన్నెల ఎంపీసీ 921 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళా శాలలో పవార్ స్వప్న రెండో సంవత్సరం ఎంపీసీలో 915 సాధించింది. క్రిసెంట్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 182 మంది విద్యార్థులకు 121 మంది విద్యార్థులు పాసయ్యారు. రెండో సంవత్సరంలో 203 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 100 మంది విద్యార్థులు పాసయ్యారు.

'ఆదర్శ'లో ఉత్తమ ఫలితాలు...


అందె దివ్య


గోపు గౌతమి

బజార్‌హత్నూర్: మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో అందె దివ్య 884 మార్కులు, గోపు గౌతమి 883 మార్కులు సాధించారు. బజార్‌హత్నూర్ గ్రామానికి చెందిన చట్ల హర్షిత్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 465 మార్కులు సాధించాడు.

కేజీబీవీలో 98% ఉత్తీర్ణత


శ్రావణి


శాలిని


వాణిశ్రీ

తలమడుగు: మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరంలో 98 శాతం విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో శాలిని 1000 మార్కుల గాను 928, ఇంటర్ మొదటి సంవత్సరంలో శ్రావణి 440 మార్కులు గాను 424 సాధించారు. ఎంపీసీలో వాణిశ్రీ 470 మార్కులకు 430 సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్‌గా బైపీసీలో జి హారిక 1000 మార్కులకు 919, లక్ష్మి 889 మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో జస్వంత్ 1000 మార్కులకు 929 సాధించారు. వాణిశ్రీ 810 మార్కులు సాధించారు.

బాలికలే టాపర్లు


దీపిక


శ్రద్ధ

బేల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాల్లో బాలికలే టాపర్లుగా నిలిచారు. తెలుగు మీడియంలో దీపిక, బైపీసీ గ్రూపులో 937 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. మరాఠీ మీడియంలో శ్రద్ధ, సీఈసీ గ్రూపులో 777 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85. 47శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 85.65శాతం ఉత్తీర్ణత సాధించారు.

వందశాతం ఉత్తీర్ణత


అశ్విని

నేరడిగొండ: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో బోథ్ మండల విద్యార్థులు సత్తా చాటారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ కళాశాలకు చెందిన విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీలో బి.హాసిని 430, జి.ఐశ్వర్య 430, జె.స్వరూప 428, జి.పూజిత 428, ఎం.నందిని 428, పి.శ్రావ్య 427, టి.ప్రియాంక 427, ఆర్.వైష్ణవి 425, ఎస్.విద్యాశ్రీ 425, టి.త్రిష 424, ద్వితీయ సంవత్సరం బైపీసీలో డి.పావని 980, సి.హెచ్. సంజన 977, బి.సోనీ 972, ఎ.చందన 971, సి.హెచ్. మధుశా 970, ఎ.ప్రతిభ 969, బి.రాజ అక్షయ 968, ఎం.అంజలి 967, జి.శిరీష 967, జి.శిరీష 967 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరంలో మంద నిఖిత 953, దుర్గ 951, అంజలి 979, ఉమామ్ 954, ప్రత్యూష 799, శిరీష 809, ప్రథమ సంవత్సరంలో మల్లీశ్వరి 45, అమూల్య 437, శ్రద్ధ రెడ్డి 430, తబస్సుమ్ 429, అంజలి 375, సేవంత 366 మార్కులు సాధించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ


లాడెన్

ఇచ్చోడ: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఇచ్చోడ గిరిజన, మైనార్టీ గురుకుల బాలికల, బాలుర కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆర్ .హిమబింధు ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో 938, ఎం సోను బాయి బైపీసీ సెకండ్ ఇయర్‌లో 926 మార్కులు సాధించింది. సీహెచ్. అంగూరి బైపీసీ సెకండ్ ఇయర్‌లో 923 మార్కులు సాధించి కళాశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

మైనార్టీ గురుకుల కళాశాలలో..

మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారు. హెచ్ఈసీలో ఫస్ట్ ఇయర్ విద్యార్థి ఎస్‌కే రఫీఫ్ 470 మార్కులు సాధించి టపర్‌గా నిలిచారు. ఎస్‌కే లాడెన్ హెచ్ఈసీలో ఫస్ట్ ఇయర్‌లో 464 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యూనుస్ సలీం తెలిపారు.

సత్తాచాటిన విద్యార్థులు


బి.సంజన


కోడప అంజు

తాంసి: తాంసి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో మొత్తం 390 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 282 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 315 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 264 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో ఎడ్ల అక్షయ 896 మార్కులు, బక్కి సంజన 883 మార్కులు, ఎంపీసీలో తుమ్మల అంకిత 900 మార్కులు, సీఈసీలో కొడప అంజు 925 మార్కులు సాధించారు.

మహాత్మాజ్యోతిబా పూలే విద్యార్థులు

మండలంలోని బండల్ నాగాపూర్‌లో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఎ.సరిత 461 మార్కులు, బైపీసీలో సౌజన్య 434, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో విజయలక్ష్మి 896 మార్కులు సాధించగా, బైపీసీలో జి.కుషి 969 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది.

ప్రైవేట్ కళాశాల విద్యార్థులు

ఉట్నూర్‌రూరల్: ఇంటర్ ఫలితాల్లో ఏఆర్ఎస్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో అన్వరఖానం 434, అనసాద్దిన్ 417, బైపీసీ జుహా తహసీం 427, అమీనా ఫాతీమా 422, హెచ్ఈఈసీ తహసీం 467 , మహేశ్ 405 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో సమీర నాజ్ 914, బైపీసీ జోహా ఫాతీమా 966, హెచ్ఈసీ మదిహా శిరీన్ 678 సాధించారు. అదే విధంగా చైతన్య కళాశాల విద్యార్థులు రిషిత 452, సందీప్ 439, దాసండ్ల అశ్విని 428, బన్ని 362, వేణుగోపాల్ 361, బైపీసీలో శైలజ 375, బానోత్ సోనాలి 359, అశ్విని 351, ద్వితీయ సంవత్సరంలో బాదావత్ సచిన్ 962, అన్స్ బాబు 918, రాథోడ్ సచిన్ 910, అక్షయ్ కుమార్ 909, బైపీసీలో వరుణ్ 945, ప్రవీన్ 944 సాధించారు.

క్లుప్తంగా

ఫిషర్‌మెన్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నగేశ్

కైలాస్‌నగర్: తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఆదిలాబాద్ పట్టణంలోని విద్యానగర్‌కాలనీకి చెందిన గుడిపెల్లి నగేశ్‌ను నియమించారు. ఈమేరకు కమిటీ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియమాకానికి సహకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యేల వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ సెక్రటరీ సత్తు మల్లేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికీ ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ సవాయిసింగ్

బేల: ఇంటింటికీ వెళ్లి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని తహసీల్దార్ సవాయిసింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో ఓటరు స్లిప్‌ల పంపిణీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు స్లిప్‌లను కచ్చితంగా సంబంధిత ఓటర్లకే ఇవ్వాలని, ఇతరులకు ఇవ్వరాదని, రాజకీయ నాయకులు ఇవ్వద్దన్నారు. వచ్చే నెల 8లోపు పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. తర్వాత బూత్‌ల వారీగా బూత్ లెవల్ అధికారులకు ఓటరు స్లిప్‌లు, ఓటరు గైడ్, సి విజిల్ యాప్ పత్రాలను అందజేశారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సిడాం వామన్‌రావు, సూపర్‌వైజర్‌లు గీత, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

'ఆరోపణలు అవాస్తవం'

ఖానాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల నుంచి తాము కమీషన్లు తీసుకుంటున్నామని సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని సీడీపీవో సరిత అన్నారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్రాల్లో పలు కార్యక్రమాల నిర్వహణ సమయంలో ఐఈసీ మెటీరియల్ ఏర్పాటు చేసుకోవాలని ప్రాజెక్ట్, సెక్టార్ సమావేశాల్లో తాము టీచర్లకు తెలిపాము.. తప్ప ఫ్లెక్సీల కోసం డబ్బులు వసూలు చేయలేదని పేర్కొన్నారు. సమావేశంలో సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

నీటి ఎద్దడి నివారించాలి


సమస్యలు తెలుసుకుంటున్న శంభు

ఖానాపూర్: మండలంలోని కోలాంగూడ పంచాయతీలోని కుసుంపూర్‌లో తాగునీటి ఎద్దడిని నివారించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం గ్రామానికి వెళ్లి నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న 40 కుటుంబాలకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని.. చేతిపంపు ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదని పేర్కొన్నారు. నీటి సమస్య పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో చందన్, దేవ్, సొంగుబాయి, శ్యామల తదితరులు ఉన్నారు.

లీకేజీలకు మరమ్మతు


మరమ్మతు చేయిస్తున్న వైస్‌చైర్మన్

ఖానాపూర్: పట్టణంలోని ఒకటో వార్డు పరిధి శాంతినగర్‌లో తాగునీటి పైప్‌లైన్ లీకేజీకి బుధవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ కావలి సంతోష్ ఆధ్వర్యంలో మరమ్మతు చేయించారు. భగీరథ పైప్‌లైన్ పగిలి తాగునీరు వృథాగా పోతుండటంతో మున్సిపల్ సిబ్బంది మరమ్మతు చేయించారు. కార్యక్రమంలో సిబ్బంది గంగాధర్, జావీద్ తదితరులు ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఖానాపూర్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు దయానంద్, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్‌పాషా, పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేశ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారికి పార్టీ ప్రచార సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణరెడ్డి, తోట సత్యం, అమానుల్లాఖాన్, జన్నారపు శంకర్, పరిమి సురేశ్, జహీర్ అహ్మద్, గంగనర్సయ్య, సత్యనారాయణ, లక్ష్మీపతిగౌడ్, సచిన్, సలీంఖాన్, ఖాజా, మీర్జాబేగ్, శేషాద్రి, సచిన్, ఆయుబ్‌ఖాన్, రమేశ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల విజయకేతనం


ఎస్. అంజలి


స్ఫూర్తి


జి. మేఘన

జైనథ్: మండల కేంద్రంలో కస్తూరిబా విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాణించారు. రెండో సంవత్సరంలో ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఎస్. అంజలి 951 మార్కులు, సీఈసీలో స్ఫూర్తి 908 మార్కులు, మొదటి సంవత్సరంలో ఎంపీహెచ్‌డబ్ల్యూలో మేఘన 430 మార్కులు, స్వప్న సీఈసీ ఫస్ట్ ఇయర్ టాపర్‌గా నిలిచారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వీణా కుమారి అభినందించారు.

విద్యార్థి ప్రతిభ


విప్లవ్

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని లాండసాంగ్వి గ్రామానికి చెందిన చెక్కాల లింగన్న నవీన దంపతుల కుమారుడు చెక్కాల విప్లవ్‌కు ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు 458 మార్కులు సాధించారు. బంధువులు, మిత్రులు మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.

విద్యుత్ సమస్య పరిష్కరించండి


వినతిపత్రం అందచేస్తున్న గ్రామస్తులు

ఉట్నూర్‌రూరల్: విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కారించాలని మండల విద్యుత్‌శాఖ అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రాని లింగోజీతండా గ్రామస్తులు అందజేశారు. బుధవారం గ్రామస్తులు మాట్లాడుతూ.. లో ఓల్టేజీ విద్యుత్ రావడంతో నీటి బోరు, ఫ్యాన్లు, ఫ్రిజ్, ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతున్నాయన్నారు. సమస్యలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జగదీష రవికుమార్, వసంతరావు, మీరామన్, సంజీవ్, మహేశ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక


ముదిరాజ్ నాయకులతో ఆడే గజేందర్

నేరడిగొండ: బోథ్ మండలంలోని కౌఠ(బి) గ్రామానికి చెందిన సుమారు 30 మందికి పైగా ముదిరాజ్ సంఘ నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజు రెడ్డి, సాయన్న పాల్గొన్నారు.

ట్రైనీ కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు


ట్రైనీ కలెక్టర్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

కైలాస్‌నగర్: ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ వికాస్ మహతోకు జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లాలో ఏడాది కాలం శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకుని న్యూఢిల్లీకి వెళ్లనున్న ఆయనను బుధవారం సన్మానించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షిషా, అడిషనల్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా, శ్యామలాదేవి తదితరులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఏవో అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌పై విమర్శలు సరికాదు'


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేరడిగొండ: పదేళ్ల అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని బీఆర్ఎస్ నాయకులు నాలుగు నెలల ప్రజాపాలనపై విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఏలేటి అశ్విన్ రెడ్డి అన్నారు. బుధవారం బోథ్ మండలంలో నిగిని, కంటేగాం, బాబెరతండా, సొనాల వారసంతతో పాటు మర్లపల్లి, నక్కలవాడ, పాట్నాపూర్, కరత్వాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు పూర్తి చేశామన్నారు. త్వరలోనే పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రుణం తీర్చుకుందామన్నారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల మల్లేష్, బోథ్ ఏఎంసీ మాజీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, గూడాల అనీష్, నల్ల శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి

ఇచ్చోడ: అభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ కోరారు. బుధవారం మండలంలోని నర్సాపూర్, సిరిచెల్మ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మహిముద్‌ఖాన్, ముస్తాఫా, అజీం సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీస్తున్న ఈత సరదా


సాత్నాల వాగులో స్నానం చేస్తున్న యువకులు

- వాగుల వద్ద కానరాని హెచ్చరిక బోర్డులు
- మృత్యువాత పడుతున్న యువకులు

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల శివారులోని వాగుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వేసవిలో సరదా కోసం వాగులకు స్నానాలకు వెళ్తున్న యువకులు నీటి మట్టం అంచనా వేయక, ఈత రాకపోవడంతో నీట మునిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. బుధవారం నుంచి పాఠశాలలకు సెలవులు ప్రారంభమయ్యాయి. దీంతో విద్యార్థులు తోటి మిత్రులతో కలిసి సమపంలోని వాగులకు స్నానాలకు వెళ్తున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా.. లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేస్తున్నారు. ప్రతీ ఏడాది వేసవి వచ్చిందంటే చాలు ఎక్కడో ఒకచోట యువకులు, చిన్నారులు నీటమునిగి మృత్యువాత పడుతున్నారు. ఇదిలా ఉండగా ఆదిలాబాద్ నియోజకవర్గంలో జైనథ్ మండలంలోని సాత్నాల, ఆదిలాబాద్ మండలంలోని చాందా (టి), భీంసరి, లాండసాంగ్వి తదితర గ్రామాల శివారు ప్రాంతాల్లో చిన్నా, పెద్దవాగులు ప్రవహిస్తున్నాయి.

గాలిలో కలుస్తున్న ప్రాణాలు..

విద్యార్థులకు సెలవు ఉంటే చాలు సరదా కోసం స్నానాలకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దీంతో వారి కుటుంబాల్లో తీరని విషాదం మిగులుతుంది. ఆయా ప్రాంతాల్లోని వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో గతంలో హోలీ పండుగ రోజు లాండసాంగ్వి వాగులో స్నానానికి వెళ్లి ఒకరు మృత్యువాత పడ్డారు. 2021లో సరద కోసం ఈతకు వెళ్లి పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఓ వ్యక్తి మృతి చెందారు. అదే ఏడాది మరో వ్యక్తి ఈత కోసం లాండసాంగ్వి గ్రామం సమీపం నుంచి ప్రవహిస్తున్న సాత్నాల వాగులో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థి ఈత రాక నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన హోలీ పండుగకు స్నానానికి వెళ్లిన్నా.. ఓ విద్యార్థి భీంసరి సమీపంలోని వాగులో ఈత రాక మృతి చెందారు. ఇలాంటి ఘటనలు అనేకం ఉన్నాయి. ఇవి కేవలం ఉదాహరణకు మాత్రమే. గత కొన్ని సంవత్సరాల నుంచి పదుల సంఖ్యలో వాగుల్లో పడి మృతి చెందిన ఘటనలు ఉన్నాయి.

నీటి మట్టం అంచనా వేయక..

వాగుల్లో, చెరువుల్లో సరదాగా స్నానం చేసేందుకు వెళ్లి మృత్యువాత పడుతున్నారు. నీటి మట్టం అంచనా వేయక ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నారు. లోతట్టు ప్రాంతాల సమీపంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని విమర్శలు లేకపోలేదు. అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రాణనష్టం వాటిల్లకుండా ఉండే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందడానికి వాగుల వద్దకు వచ్చి ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాంగ్రెస్ ప్రచార రథం ప్రారంభం


ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నార్నూర్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రచార రథాన్ని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుడిమేత విశ్వనాథ్, మండల అధ్యక్షుడు దేవ్‌రావ్ లోఖండే ప్రారంభించారు. బుధవారం ఖాందేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బ్రీజ్ లాల్, రాథోడ్ ఉత్తం, షేక్ దాదే అలీ, దస్తగిరి, కాంతారావు దుర్గే, కరీంఖాన్, రాథోడ్ దత్తారం పాల్గొన్నారు.